B9 NEWS
నిజం - మా ఇజం

మన.. ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం...



PUBLISHED FROM: Telangana & Andhrapradesh | సంపుటి : 01 | సంచిక : 281 | గురువారం 12-11-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-



జగన్ నన్ను చాలా ఇబ్బంది పెట్టారు

- చెప్పుడు మాటలు విని జగన్ నన్ను చాలా ఇబ్బంది పెట్టారు: విజయసాయిరెడ్డి
- పరివర్తన రాజనీతి పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి
- వైసీపీలో 70కి పైగా అవమానాలను భరించానని ఆవేదన
- ఆ పార్టీ నుంచి తనను గెంటేశారని వెల్లడి
- అన్ని జిల్లాల నుంచి కీలక వ్యక్తులు తమ పార్టీలో చేరుతున్నారన్న విజయసాయి
- ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడి

2

లంచం కేసులో నిజామాబాద్ మాజీ సీపీకి జైలు శిక్ష



2

ఇంటర్మీడియట్‌కు బదులు 12వ తరగతి..

- ఇక ఇంటర్మీడియట్‌కు బదులు 12వ తరగతి..
- వచ్చే ఏడాది నుంచే తెలంగాణలో కొత్త విద్యా విధానం!
- ఇంటర్ స్థానంలో పాఠశాల విద్యలోనే కొనసాగింపు..
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణ విద్యావ్యవస్థలో కీలక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఇంటర్మీడియట్ స్థానంలో 12వ తరగతి విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో విద్యాశాఖ ప్రగతిపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఈ నిర్ణయానికి సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేశారు. నర్సరీ నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యా వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు.

నాలుగు అంచెల్లో పాఠశాల విద్య

కొత్త విధానంలో నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు ప్రాథమిక విద్య, ఐదు నుంచి ఎనిమిదో తరగతి వరకు సెకండరీ విద్య, తొమ్మిది నుంచి పన్నెండో తరగతి వరకు సీనియర్ సెకండరీ విద్యగా విభజించాలని ప్రతిపాదించారు. పన్నెండో తరగతి పూర్తయ్యే నాటికి విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు, సమాచార విశ్లేషణ సామర్థ్యాలు పెంపొందించేలా పాఠ్యప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.

విద్యార్థుల మధ్యలో చదువు మానివేతకు అడ్డుకట్ట

పదో తరగతి తర్వాత సుమారు 40 శాతం మంది విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారని సమీక్షలో ప్రస్తావించారు. ముఖ్యంగా బాలికలు, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువుకు ఆటంకాలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పన్నెండో తరగతి వరకు ఒకే విద్యా వ్యవస్థలో చదువు కొనసాగించే అవకాశం కల్పించడం ద్వారా మధ్యలోనే చదువు మానివేసే వారి సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశంలోని 18 రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ విధానం అమల్లో ఉందని సమావేశంలో వివరించారు.

జూనియర్ కళాశాల సిబ్బందికి భరోసా

కొత్త విధానం అమలుతో జూనియర్ కళాశాలల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం స్పష్టం చేశారు. వారి ఉద్యోగ భద్రత, సర్వీసు నిబంధనలు, పదవీ విరమణ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటామని



విద్యా సంస్కరణలు

- తెలంగాణ బిడ్డలు అగ్ర దేశాలతో పోటీపడేలా విద్యా సంస్కరణలు: భట్టి విక్రమార్క
- కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క
- సుమారు రూ.11 కోట్ల వ్యయంతో అందుబాటులోకి రానున్న నూతన పాఠశాల భవనం
- పేద బిడ్డలకు ప్రపంచ స్థాయి విద్యను అందించడమే లక్ష్యమన్న డిప్యూటీ సీఎం

2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కాజీపేటలోని విద్యానగర్‌లో నూతన 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. స్థానిక బీసీ వెల్ఫేర్ బాలుర వసతిగృహం ప్రాంగణంలో సుమారు రూ.10 కోట్ల

తెలంగాణలోనే తొలి స్వచ్ఛ నగరంగా గ్రేటర్ హైదరాబాద్‌కు గుర్తింపు

స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో
గ్రేటర్ హైదరాబాద్‌కు దక్కిన స్వచ్ఛ సిటీ పురస్కారం

బ్లూకాలర్‌కు ఢోకా లేదు

- వైట్‌కాలర్ జాబ్స్‌కు ఏఐ ముప్పు..బ్లూకాలర్‌కు ఢోకా లేదు: సీఎం రేవంత్
- విద్య, ఉపాధి అవకాశాలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నామన్న రేవంత్
- ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని వెల్లడి
- విద్య, నీటిపారుదలకు నెహ్రూ బలమైన పునాదులు వేశారని వ్యాఖ్య
- మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి వల్లే భారతీయులు ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో ఉన్నారని వెల్లడి
- మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ



2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణలో విద్య, ఉపాధి అవకాశాల మెరుగుదలకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీ) మారుస్తున్నామని చెప్పారు. ఆధునిక వసతులతో స్కిల్



ఎలాంటి గ్యాప్ లేదు..

- మహేశ్ గౌడ్‌తో ఎలాంటి గ్యాప్ లేదు..
- త్వరలోనే కొత్త జాబితా: చామల కిరణ్ కుమార్ రెడ్డి
- టీపీసీసీ మీడియా కమిటీ నియామకాల నిలిపివేతపై ఎంపీ చామల వివరణ
- కేవలం చిన్న సాంకేతిక సమస్య వల్లే జాబితా విడుదలలో జాప్యం జరిగిందని వెల్లడి
- మరికొన్ని పేర్లను చేర్చి త్వరలోనే పూర్తిస్థాయి కొత్త జాబితా ప్రకటిస్తామని ప్రకటన

2

ఓటు నమోదు చేసుకోలేదు

80 లక్షల మంది పట్టభద్రులలో 10 లక్షల మంది కూడా ఓటు నమోదు చేసుకోలేదు: కవిత ఆందోళన

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కవిత

ఓటుతోనే మార్పు సాధ్యమని వ్యాఖ్య

యువత డబ్బులకు అమ్ముడుపోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు

2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని పోరాటాలు చేసినా రాష్ట్రంలో ఎలాంటి మార్పు రాలేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు.

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో సర్వమత ప్రార్థనల అనంతరం ఆమె గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల



ఆటో, ఈవీ రంగాల్లో పెట్టుబడులే లక్ష్యం..

పారిశ్రామికవేత్తలతో మంత్రి పొన్నం భేటీ

- మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి భేటీ
- సమావేశానికి హాజరైన 25 మంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు
- వచ్చే నెలలో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌పై దృష్టి
- తెలంగాణను అగ్రగామిగా నిలపడమే ధ్యేయమన్న మంత్రి



2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణను ఆటోమొబైల్, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పెట్టుబడులకు ప్రధాన కేంద్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం



కశ్మీర్‌లో ఉగ్ర కాల్పులు

ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలు

జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంలో సీఆర్పీఎఫ్‌పై ఉగ్రదాడి

అఖ్రాన్ చెక్‌పోస్టు వద్ద కాల్పులు

ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలు

ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం

ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాల గాలింపు

2

దీపావళికి టపాసులు కాలుష్యంపై యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు

కాలిస్తే తప్పేంటి?

- దీపావళి టపాసులపై యోగి ఆదిత్యనాథ్ హర్షం
- ఒక్కరోజు సంబరాలతో కాలుష్యంపై ఆందోళన ఎందుకని ప్రశ్న
- అయోధ్యలో తానూ బాణసంచా కాల్చినట్లు వెల్లడి
- పండుగలపై ఆంక్షలను తమ ప్రభుత్వం ప్రోత్సహించదని స్పష్టీకరణ
- అవినీతితో వ్యవస్థను కలుషితం చేసేవారిని ప్రశ్నించడం లేదని విమర్శ

2



All are Continues Second Page

ఇంటర్మీడియట్‌కు బదులు

12వ తరగతి..

మొదటి పేజీ తరువాయి

హామీ ఇచ్చారు.

వసతి గృహాలకు సొంత భవనాలు

సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగకుండా శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో మరుగుదొడ్లు, నిరంతర నీటి సరఫరా సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, డిజిటల్ తరగతి గదులు, క్రీడా సదుపాయాల కల్పనలో నాణ్యత పాటించాలని సూచించారు.ద

విశ్వవిద్యాలయాల్లో నియామకాలకు ఆదేశాలు

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకాలను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మార్చిన తరహాలో పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునీకరించేందుకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, పి. సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ మొలుగారం కుమార్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్కరణలు

మొదటి పేజీ తరువాయి

నుంచి రూ.11 కోట్ల అంచనా వ్యయంతో ఈ పాఠశాల భవనాన్ని నిర్మించనున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్’, ‘తెలంగాణ పబ్లిక్ స్కూల్స్’ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రపంచంలోని పది అగ్రదేశాలతో తెలంగాణ విద్యార్థులు పోటీపడేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ పటిష్ఠపరుస్తున్నారని పేర్కొన్నారు.కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగానే సెమీ రెసిడెన్షియల్ విధానంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. ఈ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు డిజిటల్ బోధన అందించడంతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. మరోవైపు, ఉపముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హనుమకొండలో ముందస్తు చర్యగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌తో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు.

ఎలాంటి గ్యాప్ లేదు..

మొదటి పేజీ తరువాయి

టీపీసీసీ మీడియా ప్యానలిస్టులు, కోఆర్డినేటర్లు, అధికార ప్రతినిధుల నియామకాల నిలిపివేత వ్యవహారంపై భువనగిరి ఎంపీ, టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ వింగ్ ఛైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టతనిచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని, ఇద్దరూ చర్చించుకునే ఈ జాబితాను సిద్ధం చేశామని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల మీడియా వింగ్‌కు సంబంధించి 20 మందితో కూడిన ప్యానలిస్టులు, సమన్వయకర్తలు, అధికార ప్రతినిధుల జాబితాను ఎంపీ చామల విడుదల చేశారు. అయితే, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ నియామక ఉత్తర్వులను నిలిపివేస్తున్నట్లు తెలంగాణ కాంగ్రెస్ తన అధికారిక ‘ఎక్స్’ ఖాతా ద్వారా ప్రకటించింది. దీంతో పార్టీ వర్గాల్లో ఈ అంశం తీవ్ర గందరగోళానికి దారితీసింది.ఈ పరిణామాలపై చామల స్పందిస్తూ వివరాలు వెల్లడించారు. ఒక చిన్న సాంకేతిక సమస్య తలెత్తడం వల్లే ప్రస్తుతానికి ఆ జాబితాను ఆపాల్సి వచ్చిందని, అంతేకానీ కమిటీని పూర్తిగా రద్దు చేయలేదని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జాబితాలో మరికొన్ని పేర్లను చేర్చి, మరింత సమగ్రమైన కొత్త జాబితాను త్వరలోనే అధికారికంగా విడుదల చేస్తామని ఆయన తెలిపారు.

కశ్మీర్‌లో ఉగ్ర కాల్పులు

మొదటి పేజీ తరువాయి

జమ్మూకశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. కుల్గాం జిల్లాలోని అఖ్రాన్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ భద్రతా సిబ్బందిపై బుధవారం మధ్యాహ్నం దాడి చేశారు. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మిర్ బజార్ సమీపంలోని చెక్‌పోస్టు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.మోటార్‌సైకిళ్లపై వచ్చిన దుండగులు మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో చెక్‌పోస్టు వద్ద విధుల్లో ఉన్న జవాన్లపై కాల్పులు జరిపారు. అప్రమత్తమైన సీఆర్పీఎఫ్ సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. వెంటనే క్విక్ రియాక్షన్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడిన జవాన్లను చికిత్స నిమిత్తం అనంత్‌నాగ్ జిల్లాలోని ఆసుపత్రికి తరలించారు.దాడి అనంతరం దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో భద్రతా బలగాలు పరిసర ప్రాంతాలను చుట్టుముట్టి గాలింపు చేపట్టాయి. ఉగ్రవాదుల ఆచూకీ కోసం కూంబింగ్ కొనసాగుతోంది. ఘటన నేపథ్యంలో కుల్గాం పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించేందుకు బలగాలు ప్రయత్నిస్తున్నాయి.

బ్లూకాలర్‌కు ఢోకా లేదు

మొదటి పేజీ తరువాయి

యూనివర్సిటీ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. బంజారాహిల్స్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో నిర్వహించిన జాతీయ విద్య, మైనార్టీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.దేశంలో విద్య, నీటిపారుదల రంగాల అభివృద్ధికి తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బలమైన పునాదులు వేశారని సీఎం పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను తొలి విద్యాశాఖ మంత్రిగా నియమించి, యూనివర్సిటీలు, ఐఐటీల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఆ ప్రయత్నాల ఫలితంగానే భారతీయులు ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని చెప్పారు.సాంకేతికత వేగంగా మారుతున్న నేపథ్యంలో కంపెనీల అవసరాలకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావంతో వైట్‌కాలర్ ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉందని, బ్లూకాలర్ ఉద్యోగాలకు మాత్రం ఆ ప్రమాదం లేదని అభిప్రాయపడ్డారు. మరోవైపు మైనార్టీలకు విద్య, ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని గుర్తుచేశారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల విషయంలో బీజేపీ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.మైనార్టీలకు ఇచ్చిన హామీ మేరకు అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చామని రేవంత్‌రెడ్డి తెలిపారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని గుర్తుచేశారు. మీరాలం చెరువుపై రూ.600 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. మూసీ అభివృద్ధి పూర్తయితే పాతబస్తీకి పర్యాటకుల రాక పెరుగుతుందని, నగరంలో నైట్ ఎకానమీకి ఊతం లభిస్తుందని చెప్పారు. ఎస్ఐఆర్ పేరుతో పేదలు, మైనార్టీలు, ఎస్టీల ఓట్లు తొలగిస్తున్నారని బీజేపీపై ఆరోపణలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మోదీని ఓడించడమే కాంగ్రెస్ లక్ష్యమని స్పష్టం చేశారు.

జగన్ నన్ను చాలా

ఇబ్బంది పెట్టారు

మొదటి పేజీ తరువాయి

వైసీపీలో తాను తీవ్ర అవమానాలను ఎదుర్కొన్నానని మాజీ ఎంపీ, పరివర్తన రాజనీతి పార్టీ (పీఆర్‌పీ) అధినేత విజయసాయిరెడ్డి అన్నారు. విజయవాడలో తన పార్టీని ప్రకటించిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను వైసీపీని స్వచ్ఛందంగా వీడలేదని, తనను అవమానించి బలవంతంగా పార్టీ నుంచి బయటకు పంపించారని ఆయన స్పష్టం చేశారు.వైసీపీలో ఉన్న సమయంలో తాను 70కి పైగా అవమానాలను భరించానని విజయసాయిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మనిషి తట్టుకోలేని రీతిలో అక్కడ అవమానాలు జరిగాయని, ఆత్మగౌరవం దెబ్బతిన్న చోట ఎవరూ ఉండలేరని వ్యాఖ్యానించారు. వైసీపీ అధినేత జగన్ కొందరి చెప్పుడు మాటలు విని తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. పార్టీ కోసం ఎంతగానో శ్రమించిన తనను చివరకు అవమానకర రీతిలో బయటకు నెట్టారని పేర్కొన్నారు.ఈ పరిణామాల నేపథ్యంలోనే సరికొత్త రాజకీయ ప్రయాణానికి శ్రీకారం చుట్టినట్లు విజయసాయిరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి కీలక వ్యక్తులు, నాయకులు తమ కొత్త పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

దీపావళికి టపాసులు

కాలిస్తే తప్పేంటి?

మొదటి పేజీ తరువాయి

దీపావళి వేడుకల్లో ప్రజలు ఉత్సాహంగా టపాసులు కాల్చడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఒక్క రోజు పండుగను ఆనందంగా జరుపుకొంటే కాలుష్యం పేరుతో అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఏంటని ప్రశ్నించారు. కాలుష్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అది కొంతకాలానికి తగ్గిపోతుందని వ్యాఖ్యానించారు.ధనత్రయోదశి, దీపావళి సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చడం సంతోషంగా ఉందని యోగి అన్నారు. అయోధ్యలో తాను కూడా దీపావళి వేడుకల్లో పాల్గొని బాణసంచా కాల్చినట్లు గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పండుగలపై ఆంక్షలు విధించడాన్ని ప్రోత్సహించలేదని, ప్రజలు స్వేచ్ఛగా వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటోందని చెప్పారు.వ్యవస్థ మొత్తాన్ని అవినీతి పనులతో కలుషితం చేసేవారిని ఎవరూ ప్రశ్నించరని, ప్రజలు ఒక్కరోజు టపాసులు కాల్చి సంబరాలు చేసుకుంటే మాత్రం వెంటనే కాలుష్యం అంశాన్ని తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. ఇతరులు పండుగలు జరుపుకొంటూ ఆనందంగా ఉన్నప్పుడే కొందరికి కాలుష్యం గుర్తుకొస్తోందని వ్యాఖ్యానించారు.దీపావళికి ముందు దేశంలోని పలు నగరాల్లో గాలి నాణ్యత క్షీణించింది. ముఖ్యంగా ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. నవంబర్ 9న ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 371గా నమోదైంది. 2021 తర్వాత ఇదే అత్యంత అధ్వాన స్థాయి. పలు పర్యవేక్షణ కేంద్రాల్లో ఏక్యూఐ 400 దాటడంతో గాలి నాణ్యత తీవ్ర కేటగిరీలోకి వెళ్లింది. ప్రస్తుతం పరిస్థితి కొంత మెరుగుపడి ‘పూర్’ స్థాయికి చేరింది.

ఓటు నమోదు చేసుకోలేదు

మొదటి పేజీ తరువాయి

ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రజలు ఓటు ద్వారా ఇచ్చే తీర్పుతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో త్వరలోనే 77 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని కవిత తెలిపారు. తెలంగాణలోని 4 కోట్ల జనాభాలో దాదాపు 80 లక్షల మంది వరకు గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అయితే అందులో కనీసం 10 లక్షల మంది కూడా ఓటర్లుగా నమోదు చేసుకోకపోవడం బాధాకరమన్నారు. అర్హులైన పట్టభద్రులంతా వెంటనే ఓటు నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కు ద్వారా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమవుతోందని కవిత ఆరోపించారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, డబ్బులకు అమ్ముడుపోకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసేందుకు తమ పార్టీ అభ్యర్థులకు వీర తిలకం దిద్ది ఎన్నికల యుద్ధరంగంలోకి దించుతున్నామని ఆమె పేర్కొన్నారు.

ఆటో, ఈవీ రంగాల్లో పెట్టుబడులే లక్ష్యం..

మొదటి పేజీ తరువాయి

చేసింది. వచ్చే నెలలో జరగనున్న ‘ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026’ను దృష్టిలో ఉంచుకుని ఈ దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఆటో, ఈవీ రంగాల కోసం కొత్తగా ఏర్పాటు చేసిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి సమావేశం జరిగింది.హైబ్రిడ్ విధానంలో జరిగిన ఈ సమావేశంలో సుమారు 25 మంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు, అగ్రశ్రేణి కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆటోమొబైల్ తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఈవీ ఛార్జింగ్ సదుపాయాలు, బ్యాటరీ టెక్నాలజీ, క్లీన్ మొబిలిటీ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. కొత్త యూనిట్ల ఏర్పాటు, ఇప్పటికే ఉన్న పరిశ్రమల విస్తరణ, విధానపరమైన అవసరాలపై పరిశ్రమ వర్గాల నుంచి మంత్రి సూచనలు కోరారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్‌కు సన్నాహాల్లో భాగంగానే ఈ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోనే ఆటోమొబైల్, ఈవీ పెట్టుబడులకు తెలంగాణను అగ్రగామి గమ్యస్థానాల్లో ఒకటిగా నిలపడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సమ్మిట్‌లో ఈ రంగాలపై ప్రత్యేక సెషన్ నిర్వహించేందుకు అవసరమైన కీలక అంశాలను కూడా ఈ సమావేశంలో గుర్తించారు.

లంచం కేసులో నిజామాబాద్ మాజీ సీఐకి జైలు శిక్ష

మొదటి పేజీ తరువాయి

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నిజామాబాద్ జిల్లా మాజీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ధరావత్ బాలాజీకి హైదరాబాద్‌లోని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. ఆయనపై నమోదైన అవినీతి కేసులో నేరం రుజువు కావడంతో కోర్టు ఆయనను దోషిగా తేల్చింది. ఈ మేరకు ఎస్‌పీఈ, ఏసీబీ కేసుల రెండో అదనపు ప్రత్యేక న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా బుధవారం (నవంబర్ 11, 2026) తుది తీర్పును వెలువరించారు.ఈ కేసు విచారణలో భాగంగా ధరావత్ బాలాజీపై వచ్చిన అభియోగాలను, ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలను న్యాయస్థానం క్షుణ్ణంగా పరిశీలించింది. నిందితుడు అవినీతి నిరోధక చట్టం (పీసీ యాక్ట్)-1988లోని సెక్షన్ 7, అలాగే సెక్షన్ 13(1)(డి) రెడ్ విత్ 13(2) నిబంధనల ప్రకారం నేరానికి పాల్పడినట్లు న్యాయమూర్తి నిర్ధారించారు.దీంతో ఈ రెండు అభియోగాల కింద బాలాజీకి ఒక్కో ఏడాది చొప్పున కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీటితో పాటు రూ.10,000 జరిమానా కూడా చెల్లించాలని ఆదేశించింది. అయితే, ఈ రెండు శిక్షలను ఏకకాలంలో (కాంకరెంట్‌గా) అనుభవించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.నిజామాబాద్ జిల్లాలో గతంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ధరావత్ బాలాజీపై 2011లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేసింది. విధుల్లో భాగంగా అక్రమాలకు పాల్పడటం, లంచం డిమాండ్ చేయడం వంటి అంశాలపై అప్పట్లో ఏసీబీ అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి ప్రత్యేక న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన న్యాయ ప్రక్రియ అనంతరం ప్రత్యేక కోర్టు ఈ కేసులో దోషికి శిక్ష ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

తెలంగాణలోనే తొలి స్వచ్ఛ నగరంగా గ్రేటర్ హైదరాబాద్‌కు గుర్తింపు

మొదటి పేజీ తరువాయి

స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ కింద కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ‘స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26’ సర్వేలో తెలంగాణ రాజధాని గ్రేటర్ హైదరాబాద్‌కు అరుదైన జాతీయ గుర్తింపు దక్కింది. రాష్ట్రంలోనే మొట్టమొదటి ‘స్వచ్ఛ నగరం’ (స్వచ్ఛ సిటీ)గా హైదరాబాద్ అవార్డును కైవసం చేసుకుంది. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ సర్వేలో హైదరాబాద్ అత్యుత్తమ పనితీరు కనబరిచి ఈ ఘనత సాధించింది.న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో బుధవారం (నవంబర్ 11) ఘనంగా జరిగిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేశారు. హైదరాబాద్ నగర ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌లు రాష్ట్రపతి నుంచి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.పట్టణ పారిశుద్ధ్య ప్రమాణాలు, నగర పరిసరాల పరిశుభ్రత, సమర్థవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) వంటి కీలక విభాగాల్లో హైదరాబాద్ చేపట్టిన వినూత్న చర్యలు, అమలు చేసిన విధానాలకు ఈ గుర్తింపు దక్కింది. నగరంలో చెత్త సేకరణ, ప్రాసెసింగ్, పారిశుద్ధ్య వ్యవస్థను ఆధునీకరించడంలో చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి.హైదరాబాద్‌కు జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు రావడం పట్ల గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) హర్షం వ్యక్తం చేసింది. ఇది జీహెచ్ఎంసీ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు నగర పౌరులందరి సమష్టి కృషితోనే సాధ్యమైందని జీహెచ్ఎంసీ తమ అధికారిక ప్రకటనలో పేర్కొంది. భవిష్యత్తులో కూడా నగరాన్ని మరింత పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు ఈ పురస్కారం కొత్త ఉత్సాహాన్నిస్తుందని అధికారులు తెలిపారు.

ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి

డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా ప్రచురణ

ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
ఓటరు జాబితా ప్రత్యేక ఓటర్ల రివిజన్ సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా డిసెంబర్ 30వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని, ఇందులో భాగంగా బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ బి.చెన్నయ్యతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు, ఓటరు జాబితా సవరణ, పేర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా వివరించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములై, అవసరమైన సూచనలు, అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా అభ్యంతరాలు, క్లెయిమ్‌లు సమర్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ సమయంలో అందిన ప్రతి అభ్యంతరాన్ని, క్లెయిమ్‌ను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.అలాగే అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణతో పాటు వాటి పరిశీలన, పరిష్కార ప్రక్రియ పూర్తయిన అనంతరం తదుపరి దశలో కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా తయారీలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి, నిబంధనల అమలు అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా ప్రచురణకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎండి హుస్సేన్,బాలకృష్ణ, ఎండి హబీబ్, పర్వతాలు, రాజేందర్, వెంకటయ్య, ఎన్నికల విభాగం సూపరిండెంట్ రవి కుమార్, ఎన్నికల డిటీ కల్పన సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి

యువత ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలి

కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశం మందిరంలో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా స్థాయి యువజనోత్సవాలను నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలు, యువతకు ఆయన అందించిన సందేశాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలతో తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, యువతలోని కళాత్మక, సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు యువజనోత్సవాలు చక్కటి వేదికలని కలెక్టర్ పేర్కొన్నారు. యువతలో దాగి ఉన్న కళాత్మక, సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు యువజనోత్సవాలు చక్కటి వేదికగా నిలుస్తాయని కలెక్టర్ తెలిపారు. విద్యతో పాటు కళలు, సాంస్కృతిక



కార్యక్రమాలు, ఇతర సృజనాత్మక రంగాల్లోనూ యువత తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన యువతకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని అవకాశాలు కల్పించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో భాగంగా జానపద నృత్యం, జానపద గానం, చిత్రలేఖనం, వీధి నాటకం, కవితా రచన తదితర ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల జిల్లాకు చెందిన యువతీ యువకులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. జానపద నృత్యం, జానపద గాన విభాగాల్లో బృంద ప్రదర్శనలు నిర్వహించగా, చిత్రలేఖనం, వీధి నాటకం, కవితా రచన విభాగాల్లో యువత తమ ప్రతిభను చాటుకున్నారు.ప్రతి విభాగంలోనూ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసి ఈ యువజనోత్సవాలతో గ్రామీణ ప్రాంతాల్లోని యువతి యువకుల ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించేందుకు దోహదపడతాయని ఈ అవకాశాన్ని యువతి యువకులు అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, యువజన, క్రీడల శాఖ అధికారులు, వివిధ మండలాల నుంచి హాజరైన యువతీ యువకులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం ధరల నియంత్రణకు పటిష్ట చర్యలు

నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే బియ్యం విక్రయించాలి

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ జిల్లాలో బియ్యం ధరలను నియంత్రిస్తూ, వినియోగదారులకు ప్రభుత్వం ఆమోదించిన ధరలకు నాణ్యమైన బియ్యం అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరల (ఎంఆర్‌పీ) కంటే అధిక ధరలకు బియ్యం విక్రయించే వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ మేరకు బుధవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ధరల పర్యవేక్షణ కమిటీ (డీపీఎంసీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో నిత్యావసర వస్తువుల ధరలు, మార్కెట్‌లో వాటి లభ్యత, బియ్యం ధరల నియంత్రణ, నిల్వల పరిస్థితి, వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం. 26 మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో బియ్యం ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ రకాల బియ్యానికి 26 కిలోల ప్యాకెట్ బస్తాల విక్రయాల ప్రాతిపదికన కిలోకు గరిష్ట చిల్లర ధరలను కమిటీ నిర్ణయించిందని వెల్లడించారు.నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలు:బీపీటీ / కేఎన్ఎం రకం బియ్యం కిలో రూ.66,ఆర్ఎన్ఆర్ / తెలంగాణ సోనా కిలో రూ.74,హెచ్ఎంటీ / జేఎస్ఆర్ కిలో రూ.79,ఈ ధరలను రైస్ మిల్లర్లు, బియ్యం వ్యాపారులు గరిష్ట వినియోగదారు ధరలుగా అంగీకరించారని కలెక్టర్ తెలిపారు. 25, కిలోల ప్యాకెట్ బస్తాలపై నిర్దేశించిన ధరలను తప్పనిసరిగా ముద్రించాలని సూచించారు. హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, సూపర్ మార్కెట్ల నిర్వాహకులు నిర్ణయించిన గరిష్ట ధరల కంటే అధికంగా వసూలు చేయరాదని స్పష్టం చేశారు. కేవలం బ్రాండ్ పేరు లేదా బ్రాండ్ విలువ ఆధారంగా ఒకే రకం బియ్యాన్ని అధిక ధరకు విక్రయించడానికి అనుమతి లేదన్నారు.రైస్ మిల్లర్లు ప్రతి నెలా కొనుగోలు రిటర్నులను సంబంధిత శాఖలకు సమర్పించాలని, ఏ1, ఏ2, బి చట్టబద్ధ రిజిస్టర్లు, అమ్మకపు ఇన్‌వాయిస్‌లు, కొనుగోలు బిల్లు పుస్తకాలను నిర్దేశిత విధానంలో నిర్వహించాలని సూచించారు. వ్యాపారులందరూ జీఎస్టీ, తూనికలు మరియు కొలతలకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.బియ్యం ధరల నియంత్రణ నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ శాఖల అధికారులతో సంయుక్త బృందాలను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని హోల్‌సేల్, రిటైల్ దుకాణాలు, బియ్యం విక్రయ కేంద్రాలు, ప్యాకింగ్ యూనిట్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ప్యాకెట్ బస్తాలపై ముద్రించిన గరిష్ట చిల్లర ధరలు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాన్ని లీగల్ మెట్రాలజీ అధికారులు పరిశీలించాలని సూచించారు. ధరల లేబుళ్లలో అక్రమంగా మార్పులు చేయడం, తప్పనిసరిగా ముద్రించాల్సిన వివరాలను ముద్రించకపోవడం, నిర్ణీత గరిష్ట చిల్లర ధర కంటే అధిక ధరలను ముద్రించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే సంబంధిత ప్యాకింగ్ యూనిట్లపై లీగల్ మెట్రాలజీ చట్టం-2009, ప్యాకేజ్డ్ కమోడిటీస్ నిబంధనలు-2011 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పేదలకు సరఫరా చేసే బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమ నిల్వలు, రవాణా, ఇతర ప్రాంతాలకు తరలింపు వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో స్థానిక వినియోగ అవసరాలకు సరిపడా బియ్యం, ధాన్యం నిల్వలు అందుబాటులో ఉండేలా కొనుగోళ్లు, నిల్వల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ధాన్యం ఇతర జిల్లాలకు లేదా పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నట్లు సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.స్థానిక మార్కెట్లలో బియ్యం కొరత ఏర్పడినా, ధరలు అసాధారణంగా పెరిగినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలను పెంచే ప్రయత్నం చేసినా, నిబంధనలను ఉల్లంఘించినా వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ధరల స్థిరీకరణ నిధి (పీఎస్ఎఫ్) మార్గదర్శకాల ప్రకారం అవసరమైన మార్కెట్ జోక్య చర్యలను పరిశీలించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, బియ్యం విక్రయ కేంద్రాల్లో ధరల వివరాలు వినియోగదారులకు స్పష్టంగా తెలిసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందిన వెంటనే విచారణ చేపట్టి, నిబంధనలను ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవన, ఆయిల్‌ఫెడ్, మార్క్‌ఫెడ్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ మెట్రాలజీ శాఖల జిల్లా అధికారులు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారుల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఈవీఎం,వీవీప్యాట్ యంత్రాల భద్రతను,ఈవీఎం గోదాంను సందర్శించిన కలెక్టర్

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం), ఓటర్ వెరిఫైయబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వీవీప్యాట్) యంత్రాల భద్రత, నిర్వహణ పై ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల భద్రపరిచే గోదాంను, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ గోదాంలో భద్రపరిచిన ఈవీఎం, వీవీప్యాట్ యంత్రాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. యంత్రాల నిల్వకు సంబంధించిన రికార్డులు, నిర్వహణ పుస్తకాలు, ఇతర ముఖ్యమైన దస్త్రాలను తనిఖీ చేసి సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదాంలో యంత్రాల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, రికార్డుల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాలు అత్యంత కీలకమైనవని, వాటి భద్రత, నిర్వహణ విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం నిర్వహణ, యంత్రాల భద్రపరిచే విధానం, సంబంధిత రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించడం ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎం.డి. హుస్సేన్, బాలకృష్ణ పాల్గొన్నారు. అలాగే జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి రవికుమార్, డీటీ కల్పనతో పాటు సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది హాజరయ్యారు.



30వ రోజుకు చేరిన ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమ్మె

నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
ఎన్హెచ్ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మెకు ఎంపీ, ఎమ్మెల్యేలు సంఘీభావం తెలిపారు.సమ్మె శిబిరాన్ని ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సమ్మె శిబిరం నుంచే ఆరోగ్యశాఖ మంత్రి, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్‌తో ఎంపీ ఫోన్‌లో చర్చలు జరిపారు.ఎన్హెచ్ఎం ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఎంపీ మల్లు రవి కోరారు.ఉద్యోగుల డిమాండ్లపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని అధికారులకు సూచించారు.అవసరమైతే ఆర్థికశాఖ మంత్రితోనూ చర్చిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.సమ్మెతో ప్రజలకు వైద్యసేవల్లో జాప్యం జరుగుతోందని ఎంపి మల్లురవి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, గ్రాస్ శాలరీపై లిఖితపూర్వక హామీ వచ్చే వరకు సమ్మె కొనసాగిస్తామని ఎన్హెచ్ఎం జేఏసీ ప్రకటించింది.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన ప్రజాప్రతినిధులకు జేఏసీ నాయకుల కృతజ్ఞతలు తెలిపారు.





మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను

నారాయణపేట,మన ప్రజాపక్షం:
మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ విద్యారంగ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను పిలుపునిచ్చారు.బుధవారం భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్‌తో కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశానికి విశిష్ట సేవలందించారని కొనియాడారు. దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి, విద్యావకాశాల విస్తరణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే వ్యక్తి వికాసం, సమాజ అభివృద్ధి, దేశ ప్రగతి సాధ్యమవుతాయని అన్నారు.జాతీయ సమైక్యత, మతసామరస్యం, సమానత్వం వంటి ఉన్నత విలువల కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలన్న ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని, విద్య ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విద్యారంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, వివిధ శాఖల అధికారులు, మైనార్టీ సంక్షేమ శాఖ సిబ్బంది రషీద్, షమీమ్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

అధికార, ప్రతిపక్షాలు ఉద్యమకారుల హక్కుల పట్ల స్పందించడం స్వాగతనీయం

తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు భరోసా కల్పించాలి

టీజేఏసీ నేత శ్రీనివాస్

అచ్చంపేట,మన ప్రజాపక్షం:



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన,తెలంగాణ ఉద్యమకారుడు, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకునేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ముందుకు రావడం స్వాగతించదగిన పరిణామమని టీజేఏసీ నేత శ్రీనివాస్ అన్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు వీరేశం, సామ్యూల్, జనగామ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ప్రతాపరెడ్డి తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఈ సహాయం కుటుంబానికి కొంతమేర ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం హర్షణీయమన్నారు.ఉద్యమకారులకు భరోసా కల్పించాలి.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారులను, తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు స్వయంగా కలిసి పరామర్శించాలని, వారికి అండగా ఉన్నామనే భరోసా కల్పించాలని శ్రీనివాస్ సూచించారు.రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కాలయాపన చేయకుండా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారికి తగిన గుర్తింపు, గౌరవం, ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం శాశ్వత కార్యాచరణ రూపొందించాలని టీజేఏసీ నేత శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

మన ప్రజాపక్షం

ఉయ్యాలవాడ రేషన్ దుకాణంలో అక్రమాలు

5.39 క్వింటాళ్ల సన్నబియ్యం తక్కువగా గుర్తింపు

డీలర్‌పై కేసు నమోదు.. బియ్యం, ఈ-పాస్ యంత్రం సీజ్



నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందించాల్సిన రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీన నాగర్‌కర్నూల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలోని చౌకధరల దుకాణం (ఎఫ్‌పీ షాప్ నంబర్ 3410024)పై జిల్లా పౌర సరఫరాల అధికారి హైదర్ అలీ ఖాన్ పఠాన్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా దుకాణ డీలర్ బాదం వెంకటస్వామి సమక్షంలో ఈ-పాస్ యంత్రంలోని నిల్వ వివరాలను, దుకాణంలో ఉన్న భౌతిక నిల్వలను అధికారులు పరిశీలించి సరిపోల్చారు. ఈ సందర్భంగా సన్నబియ్యం నిల్వల్లో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ-పాస్ యంత్రం ప్రకారం దుకాణంలో 15.39 క్వింటాళ్ల సన్నబియ్యం నిల్వ ఉండాల్సి ఉండగా, భౌతికంగా కేవలం 10 క్వింటాళ్లు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. దీంతో 5.39 క్వింటాళ్ల సన్నబియ్యం తక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు.తక్కువగా ఉన్న బియ్యానికి సంబంధించి డీలర్ ఎలాంటి సరైన లెక్కలు, రికార్డులు సమర్పించలేకపోయారు.లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ చేయకుండా, ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టించినట్లు తనిఖీలో గుర్తించారు.ఈ నేపథ్యంలో సంబంధిత డీలర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వులు-2016లోని క్లాజ్ 17(వ) ఉల్లంఘన కింద, నిత్యావసర సరుకుల చట్టం-1955లోని సెక్షన్ 6-ూ ప్రకారం కేసు నమోదు చేశారు. దుకాణంలో మిగిలి ఉన్న 10 క్వింటాళ్ల పీడీఎస్ సన్నబియ్యంతో పాటు ఈ-పాస్ యంత్రాన్ని అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.సీజ్ చేసిన బియ్యాన్ని తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు భద్రపరిచేందుకు నాగర్‌కర్నూల్ పట్టణంలోని చౌకధరల దుకాణం నంబర్ 3410012 డీలర్ ఇందిరమ్మకు అప్పగించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించినా, అక్రమంగా నిల్వ చేసినా సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. రేషన్ దుకాణాల డీలర్లు నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన సరుకులను పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులకు స్పష్టం చేశారు.

నవంబర్ 30లోగా భూముల రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలి

శాటిలైట్ విధానం ద్వారా రాష్ట్రస్థాయిలో రీ సర్వే పనుల నిరంతర పర్యవేక్షణ

జిల్లాల్లో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

అధికారులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి ఆదేశం



నాగర్ కర్నూల్,మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ జిల్లాలో 19 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ పూర్తి ,రిసర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించేలా జిల్లా యంత్రాంగం పటిష్ట ప్రణాళికతో అమలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను నవంబర్ లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూముల రీ సర్వే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తూ నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం రెవిన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియ పురోగతిని జిల్లాల వారీగా సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన గ్రామాల వివరాలు, ఇంకా సర్వే నిర్వహించాల్సిన గ్రామాల సంఖ్య, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు, సాంకేతిక సమస్యలు తదితర అంశాలపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ



సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూముల రీ సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రీ సర్వే పనుల పురోగతిని రాష్ట్రస్థాయిలో శాటిలైట్ విధానం ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని వెల్లడించారు.ప్రతి జిల్లాలో సర్వే పనులు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలని, పనుల పురోగతిలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.మద్దిమడుగు గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియకు రాష్ట్రస్థాయి నుండి ప్రత్యేక సర్వేయర్ అధికారిని రేపు జిల్లాకు పంపించినట్లు మంత్రి తెలిపారు.రీ సర్వే నిర్వహణలో క్షేత్రస్థాయిలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో ఎక్కడా సర్వే ప్రక్రియకు ఆటంకాలు కలగకుండా అవసరమైన సాంకేతిక,పరిపాలనాపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ జిల్లాలో భూముల రీ సర్వే పురోగతిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. జిల్లాలోని 20 మండలాల పరిధిలో మొత్తం 72 గ్రామాల్లో మొదటి విడత భూముల రీ సర్వే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటివరకు 19 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లో కూడా సర్వే పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు.జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములు, నీటిపారుదల శాఖకు సంబంధించిన భూములతో పాటు రైతులకు చెందిన వ్యక్తిగత భూముల వివరాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సర్వే చేపడుతున్నట్లు వివరించారు. భూముల వాస్తవ పరిస్థితులు, అందుబాటులో ఉన్న రికార్డులను సమన్వయం చేసుకుంటూ సర్వే ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, సర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పురోగతిని పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ మంత్రికి వివరించారు.రాష్ట్రస్థాయి నుంచి నియమితులై వచ్చే ప్రత్యేక అధికారికి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని, మద్దిమడుగు గ్రామంలోని అటవీ మరియు ప్రభుత్వ రైతులకు సంబంధించిన భూముల వివరాలను పక్కాగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించి ఆన్లైన్ లో నమోదయ్యేల చర్యలు తీసుకుంటామని,చేపట్టనున్న భూముల రీ-సర్వే ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ మంత్రికి వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ బి.చెన్నయ్య, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సర్వేయర్ గిరిధర్, ఆర్డీవోలు అర్చన, బన్సీలాల్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాల చెల్లింపులపై మారటోరియం అమలు చేయాలి

రుణాల రీషెడ్యూలింగ్‌కు చర్యలు తీసుకోవాలి

రైతుల రుణాల వసూలుకు ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టవద్దు

జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట,మన ప్రజాపక్షం:ం
నారాయణపేట జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్ లో బ్యాంకర్లతో నిర్వహించిన ప్రత్యేక జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ (స్పెషల్ డీసీసీ) సమావేశంలో ఆమె మాట్లాడారు.జిల్లాలో గత 13 నెలలుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, సాధారణ వర్షపాతంతో పోలిస్తే 45 శాతం, గత ఏడాది వర్షపాతంతో పోలిస్తే సుమారు 65 శాతం లోటు వర్షపాతం నమోదైందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో నారాయణపేట జిల్లా అత్యంత తీవ్రంగా వర్షాభావ ప్రభావానికి గురైన జిల్లాల్లో ఒకటిగా ఉందని పేర్కొన్నారు.వర్షాభావ పరిస్థితుల తీవ్రతను శాస్త్రీయంగా అంచనా వేసేందుకు ప్రభుత్వం, సంబంధిత శాఖలు వివిధ అంశాలను సమగ్రంగా పరిశీలించాయని తెలిపారు. మండలాల వారీగా వర్షపాతం, పంటలకు అవసరమైన కీలక దశల్లో వర్షాలు కురిశాయా లేదా, పంటల ఎదుగుదలపై వాటి ప్రభావం, సాగునీటి సరఫరా, భూగర్భ జలాల లభ్యత వంటి అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించిన అనంతరం ప్రభుత్వానికి నివేదికలు, ప్రతిపాదనలు పంపించినట్లు వివరించారు. ఈ పరిశీలనల ఆధారంగా జిల్లాలోని మొత్తం 13 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించినట్లు తెలిపారు.వర్షాభావం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. వరి సాగు నుంచి పత్తి తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుకు మారిన రైతులు కూడా పెట్టుబడులు పెట్టి ఆశించిన దిగుబడులు పొందలేకపోయారని తెలిపారు. ముఖ్యంగా పత్తి పంటలో సాధారణంగా ఎకరాకు సుమారు 12 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, ప్రస్తుతం నాలుగు నుంచి ఐదు క్వింటాళ్లకే పరిమితమవుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. పంటల దిగుబడులు గణనీయంగా తగ్గడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఉన్నత స్థాయిలో సమీక్షించడంతో పాటు శాసనసభలో కూడా ఈ అంశంపై చర్చించిందని కలెక్టర్ వెల్లడించారు. రైతులు తీసుకున్న రుణాల చెల్లింపులపై మారటోరియం విధించడం, రుణాల పునర్వ్యవస్థీకరణ (రీషెడ్యూలింగ్) ద్వారా రైతులకు ఉపశమనం కల్పించే అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు, బ్యాంకు మేనేజర్లు రైతులకు సంబంధించిన రుణాల విషయంలో ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల రుణాల వసూలు విషయంలో ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టరాదని, రుణాల చెల్లింపులపై మారటోరియం అమలు చేయడంతో పాటు, అవసరమైన చోట రుణాల పునర్వ్యవస్థీకరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత బ్యాంకులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని బ్యాంకుల ప్రధాన అధికారులు, రీజినల్ మేనేజర్లు, డివిజనల్ మేనేజర్లు తమ పరిధిలోని అన్ని శాఖల మేనేజర్లకు ఈ విషయంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. కేవలం ఉత్తర్వులు జారీ చేయడమే కాకుండా, శాఖల వారీగా సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలోని బ్యాంకు సిబ్బందికి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలను వివరించాలని సూచించారు.ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందని, రైతులకు మరింత ఆర్థిక భారం కలగకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు జిల్లాలోని ప్రతి బ్యాంకు శాఖకు చేరేలా చర్యలు తీసుకుని, వాటిని కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమం, వారి ఆర్థిక భద్రతకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో బ్యాంకర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్డీవో వెంకట్ రాములు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, లీడ్ బ్యాంక్ మేనేజర్ సురేష్ ఆత్రేయ, అన్ని బ్యాంకుల మేనేజర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి అడహక్ కమిటీ మెంబర్ టైగర్ రమేష్ కొప్పుల



నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు జాగ్రత్తలే పరిష్కారమని నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని ప్రతి వార్డులో, గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా టైగర్ కొప్పుల రమేష్ అన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో వారు మాట్లాడారు.ఎల్‌నినో వంటి ప్రకృతి మార్పులను మనం నియంత్రించలేకపోయినా, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వాటి ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని తెలుగుదేశం పార్టీ నాగర్‌కర్నూల్ అధికార ప్రతినిధి అడక్ కమిటీ మెంబర్ టైగర్ కొప్పుల రమేష్ అన్నారు.వర్షాలు సరిగా కురవక భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, దీని ప్రభావంతో ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత, విద్యుత్ సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. పాఠశాలల పని దినాల మార్పుపై కూడా ఆలోచనలు జరుగుతున్న సందర్భాలు ఉన్నాయని, కొన్ని బస్‌స్టాప్‌లలో మరుగుదొడ్ల వద్ద సైతం నీటి కొరత కారణంగా ఇబ్బందులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ సమస్యలు మరింత తీవ్రం కాకుండా ఇప్పటి నుంచే అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో ప్రజాపాలన తరహాలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల మాదిరిగా, నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణంలోని ప్రతి నాగర్ కర్నూల్ వార్డులో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు నీటి పొదుపు, విద్యుత్ ఆదా, తాగునీటి సంరక్షణపై అవగాహన కల్పించాలని ప్రభుత్వ అధికారులను కోరారు.అలాగే రైతులకు పంటల సాగుపై ముందస్తు సూచనలు అందించాలని, పశువులు, మేకలకు మేత కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కార్యాచరణ రూపొందించి ప్రజలకు అవసరమైన సూచనలు అందించాలని టైగర్ కొప్పుల రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు బాలకృష్ణ, సుబ్బారెడ్డి, దివాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రణామ్ డే కేర్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్ల కేసుల విచారణ చేపట్టాలి
డే కేర్ సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

నారాయణపేట,మన ప్రజాపక్షం:
నారాయణపేట పట్టణంలోని పాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక సందర్శించారు. సెంటర్ లో వృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన వసతులు, ఆరోగ్య సంరక్షణ, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డే కేర్ సెంటర్‌లోని వృద్ధులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజన సదుపాయాలు, వైద్య సేవలు, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వారి ఆరోగ్య సంరక్షణతో పాటు సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల పోషణ సంక్షేమ చట్టం కింద నమోదైన పెండింగ్ కేసుల వివరాలను అధికారులతో సమీక్షించారు. సీనియర్ సిటిజన్లకు న్యాయపరమైన సేవలు మరింత చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రణామ్ డే కేర్ సెంటర్‌లోనే సీనియర్ సిటిజన్ల కేసులపై విచారణ నిర్వహించాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు.వృద్ధులు తమ హక్కులను పరిరక్షించుకునేలా, చట్టపరంగా వారికి కల్పించిన సౌకర్యాలు, సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.వృద్ధుల పట్ల గౌరవభావంతో వ్యవహరిస్తూ, వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.వృద్ధుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ వారికి సకాలంలో న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో భాగమని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే డే కేర్ సెంటర్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, కంటి చూపు సమస్య తో ఇబ్బంది పడుతున్న వృద్ధులను హైదరాబాద్ లోని సరోజినిదేవి కంటి ఆస్పత్రికి తరలించి కంటి ఆపరేషన్ చేయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కు సూచించారు. అనంతరం పక్కనే ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్, డే కేర్ సెంటర్ పర్యవేక్షకుడు సాయి, సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణలో మొదలైన అయ్యప్ప స్వామి సంబరాలపై ప్రత్యేక కథనం

మన ప్రజాపక్షం డెస్క్:
అయ్యప్ప స్వామి హిందూ దేవతలలో ఒకరు. ఈయనను హరిహరసూతుడని, ధర్మశాస్త్ర మణికంఠుడని కూడా పిలుస్తారు. అయ్యప్ప పూజ సంప్రదాయం అధికంగా దక్షిణ భారతదేశంలో ఉంది. అయ్యా (=విష్ణువు) అప్ప (=శివుడు) అని పేర్ల సంగమంతో అయ్యప్ప నామము పుట్టిందన్నారు. మహిషి అనే రాక్షసిని చంపి అయ్యప్ప శబరిమలై లో వె లిశాడన్నారు. కేరళలోని శబరిమలై హిందువుల ప్రధాన యాత్ర స్థలాలను ఒకటి. శబరిమలై లో అయ్యప్పను బ్రహ్మచారిగా పూజిస్తారు అన్నారు. శబరిమలై లోని ప్రధాన దేవాలయాలే కాకుండా అనేక దేవాలయాలు ఉన్నాయి.కేరళలోనే కులతు పుళలో ఇతన్ని బాలుని రూపంలో అర్చిస్తారు. అచ్చన్ కోవిల్లో పుష్కల పూర్ణ అనే దేవేరుల సమేతుడైన అయ్యప్పను పూజిస్తారు. శబరిమలైలోని అయ్యప్ప సన్నిధికి ఏట ఐదు కోట్ల మంది భక్తులు దర్శనార్థులై వెళుతుంటారు. కంచిలోని కామాక్షి అమ్మవారి ప్రధాన ఆలయం వెనుక వైపు చేతిలో కొరడాతో అయ్యప్ప తన ఇరువురు దేవేరులతో దర్శనమిస్తారన్నారు.


ప్రధాన గాథలు,మహిషి కథనము:మహిషాసూరిని సంహరించి నందుకు దేవతలపై పగ సాధించాలని అతని సోదరీ అయినా మహిషి అనే రాక్షసి బ్రహ్మ గురించి ఘోర తపస్సు చేసిందన్నారు. బ్రహ్మ ప్రత్యక్షమైన తర్వాత మహిషి బ్రహ్మను ఈ విధంగా కోరిందన్నారు. శివుడికి, కేశవుడికి పుట్టిన సంతానం తప్ప నన్ను ఎవరు జయించకూడదన్నారు. అది కూడా హరిహర తనయుడు 12 ఏళ్ల పాటు భూలోకంలోని ఒక రాజు వద్ద సేవాధర్మం నిర్వర్తించాలన్నారు. అలా కాని పక్షంలో అతడు కూడా నా ముందు ఓడిపోవాలి అని వరం కోరిందన్నారు. తథాస్తు అని మహి షికి వరాన్ని ప్రసాదించాడు బ్రహ్మ.

అయ్యప్ప జననం:చైత్రమాసం, ఉత్తర నక్షత్రం, చతుర్దశి సోమవారం నాడు జన్మించారు.జ్యోతి రూపంగా అంబ్రర్ధారణమైన రోజు మకర సంక్రాంతి క్షీరసాగర మధనం అనంతరం దేవతలకు రాక్షసులకు అమృతం పంచేందుకు విష్ణువు మోహినిగా అవతారం ధరించి కార్యం నిర్వ హి స్తాడు.తర్వాత అదే రూపంలో విహ రిస్తున్న మోహినిని చూసి శివుడు ఆమె పట్ల ఆకర్షింపబడతాడు. వారి కలయికతో శివకేశవుల తేజస్సుతో ధనుర్మాసము 30 వ రోజు శనివారం పంచమి తిథి,ఉత్తర నక్షత్రము,వృశ్చిక లగ్నమందు శాస్త్ర (అయ్యప్ప) జన్మించాడు.ఇతడు శైవులకు, వైష్ణవులకు ఆరాధ్య దైవం తండ్రి అయిన జగత్పతి ఆజ్ఞ ప్రకారం పంపా స రోవర తీర ప్రాంతములో మెడలో మణిమాలతో శిశురూపములో అవతరించాడు. ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి,ధర్మ ప్రవర్తన, ధర్మ లోకానికి ఆశ్చర్యాన్ని కలిగించింది. తన భక్తులు ఏం ధర్మాలన్నీ పాటించాలో,ఎం నిష్ఠలతో ఉండాలో కొన్ని మార్గదర్శక సూత్రాలను ప్రతిపాదించాడు. నిష్ఠలతో అప్పటినుండి అనేక ధర్మశాస్త్రగా ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. అందుకే ఆయనకి ధర్మశాస్త్ర అనే పేరు కూడా ఉంది. అదే సమయంలో దైవ ప్రేరణ వలన వేట నిమిత్తం అటుగా వస్తాడు.పందల దేశాధీశుడు గొప్ప శివ భక్తుడైన రాజశేఖరుడు సంతానం లేక అల్లాడిపోతున్న తనను కరుణించి ఈశ్వరుడే ఆ శిశువును ప్రసాదించాడని తలచిన రాజశేఖరుడు ఆనందంతో ఆ బిడ్డను అంతపురం నకు తీసుకెళ్తాడు. బాలున్ని చూసి అతని భార్యకూడా ఎంతగానో ఆనందిస్తుంది. అయ్యప్ప అంతపురంలో అడుగుపెట్టిన వేళ విశేషం వలన ఏడాది తిరిగే సరికి రాజశేఖరుని భార్య మగ బిడ్డను ప్రసవించింది. మణికంఠుని సాత్విక గుణాల వల్ల కొందరు అయ్యా అని మరికొందరు అప్పా అని మరికొందరు రెండు పేర్లతో కలిపి అయ్యప్ప అని పిలిచేవారు. తగిన వయసు రాగానే మహారాజు కొడుకులిద్దరిని గురుకులానికి పంపిస్తాడు. రాజ గురువు అయ్యప్పను అవతార పురుషుడిగా గుర్తిస్తాడు. అయినా అయ్యప్ప కోరిక మేరకు కాదనలేక అరణ్యాన ప్రయాణానికి కావలసిన సామాగ్రిని సిద్ధం చేస్తాడు. గురుకులములో విద్యానభ్యసించి వెనుకకు వచ్చిన అయ్యప్పకు రాజ్య పట్టాభిషేకం జరపాలని అనుకుంటాడు తండ్రి. తల్లికి ఇష్టం లేక తలనొప్పి అని నాటకమాడి వైద్యులతో వ్యాధి తగ్గుటకు పులిపాలు కావాలని చెప్పిస్తుంది.నే నెల్లి తీసుకవస్తానని చెప్పి బయలుదేరుతాడు అయ్యప్ప.

మహిషా వద:అడవిలో నారదుడు మనిషిని కలిసి అయ్యప్ప గురించి నిన్ను చంపేందుకు ఒక రాజకుమారుడు వస్తున్నడని హెచ్చరిస్తాడు. మహిషి గేద రూపంలో అయ్యప్పను చంపడానికి వెళుతుంది.వీరిద్దరి మధ్య జరిగే యుద్ధాన్ని వీక్షించేందుకు సమస్తా దేవతలు అదృశ్య రూపంలో వస్తారు. ఈ సమయంలో అయ్యప్ప ఒక కొండపైకి ఎక్కి తాండవం చూస్తూ మహిషిని ఎదిరించాడు. అయ్యప్ప మహిషుల మధ్య జరిగే బీకర యుద్ధంలో చివరిగా మహిష్ని నేలపై విసిరి కొడతాడు. ఆ దెబ్బకి గేదె రూపంలో ఉన్న మహిషి మరణిస్తుంది. దేవతలంతా ఆయనను స్తుతిస్తూ ఆయన ముందుకు వస్తారు. అప్పుడు శ్రీ అయ్యప్ప ఇంద్రునితో దేవేంద్ర నేను పులిపాలు తెచ్చే నెపంపై ఇలా వచ్చాను.కాబట్టి మీరందరూ పులిలై నాకు తోడ్పడండి అని అడుగుతాడు. ఆయన కోరికపై అందరూ పులులుగా మారిపోయార న్నారు.ఇంద్రుడు స్వయంగా అయ్యప్పకు వాహనమై పులిగా మారిపోయడు. పులుల దండుతో అయ్యప్ప తన రాజ్యాం చేరుతాడు.

శబరిమలైలో నివాసము: రాజు అయ్యప్పను పట్టాభిశక్తుడిని చేయాలనుకుంటాడు. కానీ తన తండ్రి ఇచ్చిన రాజ్యాన్ని వలదని మణికంఠుడు తనకు ఒక ఆలయం నిర్మించి ఇవ్వమని కోరాడన్నారు. అందుకు నియమం ఏమిటంటే తాను ఒక బాణం వదులుతానని ఆ బాణం ఎక్కడ పడితే అక్కడ తనకు ఆలయము నిర్మించాలని అలా కట్టిన ఆలయం శబరిమలైలో ఉంది. అక్కడ అయ్యప్ప స్థిర నివాసం ఏర్పరచుకొని తన భక్తుల పూజ అందుకుంటున్నాడని భక్తుల నమ్మకం అన్నారు.

శబరిమలై యాత్ర:దీక్ష స్వీకరించి నియమాలతో మండలం గడిపిన భక్తులు శబరిమలై యాత్ర చేస్తారు. ఈ దీక్ష స్వామి సన్నిధానం సందర్శనముతో ముగుస్తుందన్నారు. శబరిమల కేరళ లోని పత్తినత్తింట జిల్లాలో పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల ప్రాంతం కిందకు వస్తుందన్నారు. గుడి సముద్ర మట్టం నుండి సుమారు 3000 అడుగుల ఎత్తులో దట్టమైన



అడవులు 18 కొండల మధ్యన కేంద్రీకృతమై ఉంటుందన్నారు. ఇక్కడికి యాత్రలు నవంబర్ నెలలో ప్రారంభమై జనవరి నెలలో ముగుస్తుంద న్నారు. మండల పూజ నవంబర్ (నవంబర్ 17)వరకు మకర విలక్కు (జనవరి 14) ఈ యాత్రలో ప్రధాన ఘట్టాలు 14వ రోజున ఆలయంలో మకర జ్యోతి దర్శనమి స్తుందన్నారు. మిగతా అన్ని రోజుల్లోనూ గుడిని మూసి ఉంచుతారు. కానీ ప్రతి మలయాళ నెలలో ఐదు రోజులు పాటు తెరిచి ఉంచుతారు.

పాదయాత్ర:పాదయాత్రకు రెండు మార్గాలు ఉన్నాయన్నారు. పెద్ద పాదం అనేది కొండల మధ్య దట్టమైన అరణ్యములో ఉన్న కాలి బాట. ఇది 80 కిలోమీటర్ల దారి. దారిలో పేరూరు తోడు కలయికట్టి అనే స్థలాలు ఉన్నాయి. మహిషి తో అయ్యప్ప స్వామి యుద్ధం చేస్తుండగా కలయికట్టి వద్ద నుండి శివ కేశవులు యుద్ధాన్ని చూశారట. ఇక్కడికి కొద్ది దూరంలో నే అళధానది (మహిషా కన్నీరు కార్చిన) నది రూపమయిందట. ఈ నదిలో భక్తులు స్నానం చేసి నదినుండి రెండు రాళ్ళని తీసుకొని వెళ్తారట. ఆ రాళ్ళను కాళిదా ముకుంద వద్ద పడేస్తారు.తర్వాత యాత్ర ముందుకు సాగి కరిమెల కొండ చేరుకుంటారన్నారు. కరిమల కొండ ఎక్కడం చాలా కఠినంగా ఉంటుందని భక్తులు చెప్తుంటారు. కరిమల కొండ చేరుకునేందుకు ఎంత కష్టంగా ఉంటుందో ఏటవాలుగా ఉన్న కొండపై నుంచి కిందకు దిగుతుండగా కాళ్లు వణుకుతుంటాయని,ఎక్కడో లోయలో పడిపోతామని కూడా భయపడకుండా "స్వామియే శరణమయ్యప్ప" అంటూ వేడుకుంటుంటే సాక్షాత్తు జ్యోతి స్వరూపుడు హరిహర రూపుడైన ఆ అయ్యప్పస్వామి పాదయాత్రలో దీక్ష తీసుకున్న స్వాముల రూపంలో వచ్చి భక్తులను సన్నిధానం వరకు తీసుకెళ్లి దర్శనం ఇవ్వడంతో పాటు వారి కోరికలను కూడా తీరుస్తారని వేద పండితులు అంటున్నారు. పేరేయపట్టమ్, చెరియానాపట్టమ్ అనే స్థలాల గుండా పంబానది చేరుకొని పంబాలో స్నానం చేసిన తర్వాత భక్తులు పెద్ద పాదములో పడిన కష్టాలను మరిచిపోవడంతో కొత్త ఉత్సాహంతో సన్నిధానానికి భక్తులు చేరుతారు. అక్కడే పంబ అనే గ్రామం కూడా ఉందన్నారు.ఇక్కడి నుండి స్వామి సన్నిధానానికి ఏడు కిలోమీటర్ల దూరం. చిన్న పాదం మార్గంలో బస్సులు కూడా తిరుగుతాయన్నారు.బస్సులపై పంబానది వరకు చేరుకోవచ్చన్నారు. చివరి నాలుగు కిలోమీటర్లు కాలినడకన వెళ్లాలన్నారు.సన్నిధానం:భక్తులు పంబానదిలో స్నానం చేసి ఇరుముడిని తలపై పెట్టుకుని అయ్యప్ప శరణం ఘోషతో నీలిమలై అనే కొండ మార్గం ద్వారా ప్రయాణిస్తారన్నారు. కన్నే స్వాములు (తొలిసారి దీక్ష తీసుకున్నవారు) తమతో తెచ్చిన ఒక బాణాన్ని దారిలో శరణం గుత్తి అనే చోట ఉంచుతారన్నారు. ఇక్కడి నుండి అయ్యప్ప సన్నిధానానికి ఒక కిలోమీటరు ఉంటుందన్నారు. సన్నిధానం వద్ద ఉన్న 18 మెట్లను పదునెట్టెంబడి అంటారు. 41 రోజులు దీక్ష తీసుకుని ఇరుముడి ధరించిన వారు మాత్రమే ఈ మెట్లు ఎక్కేందుకు అర్హత కలిగి ఉంటారని కథనం. ఒక్క మెట్టుకు ఒక్కో అధిష్టాన దేవత ఉంటుందన్నారు సన్నిధానానికి 18 మెట్ల కు నమస్కరిస్తూ స్తోత్రాలు పఠిస్తూ మెట్లను ఎక్కుతారన్నారు. ఒకవేళ 41 రోజులు దీక్ష చేయకుండా పదునెత్తంబడి బడి ఎక్కినచో అయ్యా భక్తుల కోరికలు తీరవని వేద పండితులు అంటారన్నారు. ఈ ఆలయంలో స్వామి కొలువైన సందర్భంగా 18 వాయిద్యాలను మోగించారట. సన్నిధానంలో పా వనట్టంపైన అయ్యప్ప కూర్చొని ఉన్న భంగిమతో దర్శనమిస్తారు. స్వామియే శరణమయ్యప్ప స్వామి కూర్చున్న తీరు శివలింగాన్ని తలపిస్తుందని, ఒంపు తిరిగిన ఎడమ చేయి మోహిని అవతారాన్ని తెలియజేస్తుందని చెప్తున్నారన్నారు.



మంతటి నారాయణ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, అచ్చంపేట



వెయ్యి కోట్ల విలువైన బీసీ స్టడీ సర్కిల్ భూములను ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టారు: దాసోజు శ్రవణ్

హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అక్రమ బదిలీ వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత కురువ విజయ్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేయాల్సిన స్టడీ సర్కిల్ స్థలాన్ని ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థ 'సాస్ ఇన్‌ఫ్రా'కు (ూూూ ×అటతీఖ) కట్టబెట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రక ద్రోహం చేసిందని ఆయన మండిపడ్డారు.ఖాజాగూడలోని సర్వే నంబర్ 20/1లో ఉన్న 3.17 ఎకరాల స్థలాన్ని 2013లో అప్పటి ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిల్ కోసం కేటాయించిందని దాసోజు శ్రవణ్ గుర్తుచేశారు. ఈ భూమిని సాస్ ఇన్‌ఫ్రా ఆక్రమించిందని 2020 జనవరిలోనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నిర్ధారించి, రూ.1.93 కోట్ల జరిమానా విధించారని తెలిపారు. అనంతరం ఈ భూమిని 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చినప్పటికీ, 2026 జూన్‌లో సదరు సంస్థకు రిజిస్ట్రేషన్లు, నిర్మాణ అనుమతులు ఎలా మంజూరు చేశారని ఆయన నిలదీశారు."శేరిలింగంపల్లి ఖాజాగూడ గ్రామంలో ఉన్న అత్యంత ఖరీదైన భూమిని సాస్ ఇన్‌ఫ్రాకు దోచిపెట్టారు. మరి వీళ్లు ఎవరికి చుట్టమో. ఏ లోపాయికారి ఒప్పందాలు ప్రభుత్వ పెద్దలతో ఉన్నాయో విచారణలో బహిర్గతం కావాల్సిన అవసరముంది. వీళ్లేమైనా తెలంగాణ ప్రజలకు అల్లుళ్లా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతోపాటు గచ్చిబౌలిలోని టీజీ లిప్కోకు చెందిన సుమారు రూ.6,000 కోట్ల విలువైన స్థలాన్ని కూడా ఇతర ప్రైవేటు సంస్థలకు అప్పగించారని ఆరోపించారు. ఖాజాగూడ భూ వ్యవహారంపై హైకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర విచారణ జరిపించాలని, సాస్ ఇన్‌ఫ్రాకు ఇచ్చిన అనుమతులను తక్షణమే రద్దు చేసి, భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

వ్యాసరచన పోటీల్లో లిటిల్ మైండ్స్ విద్యార్థిని విజయకేతనం



ప్రథమ బహుమతి కైవసం.. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన జి. లాస్యశ్రీ

నవంబర్ 11 (మహబూబాబాద్ జిల్లా): డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో చిలుకోడు గ్రామంలోని లిటిల్ మైండ్స్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని జి. లాస్యశ్రీ ప్రతిభ చాటుకుంది. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది.మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో 'స్వచ్ఛమైన ఓటరు జాబితా ప్రాముఖ్యత -- ఓటు హక్కు ఆవశ్యకత' అనే అంశంపై లాస్యశ్రీ వ్యాసం రచించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువ, స్వచ్ఛమైన ఓటరు జాబితా ఆవశ్యకతను తన రచనలో చక్కగా వివరించి ప్రశంసలు అందుకుంది.విద్యార్థిని సాధించిన విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మహేశ్వరి, ప్రధానోపాధ్యాయులు మాల్సూర్, ఇన్‌చార్జిలు ఎం. భవాని, శాంతి స్వరూపతో పాటు ఉపాధ్యాయులు ఉమ, భాగ్యలక్ష్మి, మంగ, రమేష్, భద్ర, సుభద్ర, శ్రీలత, సైనాజ్ తదితరులు లాస్యశ్రీని అభినందించారు.

నారాయణఖేడ్ అభివృద్ధికి 345 కోట్లకు పైగా నిధులు..ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మూడేళ్లలో పదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం.. మాజీ ఎమ్మెల్యే విమర్శలకు కౌంటర్

నవంబర్ 11 (నారాయణఖేడ్): నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గతంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న నాయకులు చేపట్టలేని పనులను తమ ప్రభుత్వం మూడేళ్లలోపు పూర్తి చేసే దిశగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. మంగళవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి చేసిన విమర్శలకు ఆయన సమాధానమిచ్చారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, మంజూరైన నిధులు, భవిష్యత్తు ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు.నారాయణఖేడ్ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో సుమారు రూ.200 కోట్లతో సమీకృత వసతి పాఠశాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే పట్టణ పరిధిలోని సుమారు 350 ఎకరాల అటవీ భూమిని గుర్తించి రూ.5 కోట్లతో పట్టణ అటవీ ఉద్యానవనంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. రూ.5 కోట్లతో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం, రూ.47 కోట్లతో ఏటీసీ కేంద్రం, రూ.2 కోట్లతో నేల పరీక్షల ప్రయోగశాల ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కమలాపూర్ చెరువులో రూ.5 కోట్లతో బోటింగ్ తదితర పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.సింగూరు నుంచి నల్లవాగు వరకు కాలువ నిర్మాణానికి రూ.65 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడనున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు, తాగునీటి అవసరాలు తీరడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సాగునీరు అందించే లక్ష్యంతో చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల



ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.నారాయణఖేడ్ పట్టణంలో రూ.16.28 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, మంగల్‌పేట నుంచి రాజీవ్ చౌక్ వరకు రూ.15 కోట్లతో మురుగునీటి కాలువలు, సీసీ రహదారులు, రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. గ్రామాల్లోనూ సీసీ రహదారులు, మురుగునీటి కాలువలు, పాఠశాలల మౌలిక సదుపాయాలు, రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.పట్టణ రింగ్‌రోడ్డు నిర్మాణంపై మాజీ ఎమ్మెల్యే చేస్తున్న విమర్శలను ఖండించిన సంజీవరెడ్డి, స్థానిక రైతులతో చర్చించి వారి అంగీకారం, సహకారంతోనే పనులు చేపడుతున్నామని చెప్పారు. చిన్నచిన్న భూములు కలిగిన రైతులు సైతం రహదారి నిర్మాణం కోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు కూడా సహకరిస్తున్నారని పేర్కొన్నారు. 100 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మించాలని చెబుతున్న మాజీ ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితులు, భూముల స్వరూపాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విస్తృత రింగ్‌రోడ్డు, బైపాస్ నిర్మాణానికి కూడా ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తామని తెలిపారు.బానాపూర్, జి. హుక్రా, వెంకటాపూర్ గ్రామాల పేరుతో రూ.1.65 కోట్ల నిధులు దుర్వినియోగమయ్యాయన్న ఆరోపణలను ఎమ్మెల్యే తప్పుబట్టారు. ఏ పనులకు నిధులు మంజూరయ్యాయి, ఎక్కడ పనులు జరిగాయి, ఏ శాఖ పర్యవేక్షించిందనే వివరాలన్నీ అధికారిక రికార్డుల్లో ఉన్నాయని చెప్పారు. పనులు జరగలేదని, రికార్డుల్లో తప్పులు ఉన్నాయని ఆరోపించే వారు పని ఉత్తర్వులు, కొలతల పుస్తకాలు, ఫొటోలు, ఇతర ఆధారాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.గత పదేళ్ల పాలనలో జరిగిన భూ వ్యవహారాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు, ప్రభుత్వ భూముల పంపిణీపై వచ్చిన ఆరోపణలకు మాజీ ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో మునిగిన భూముల రికార్డులు, ధరణిలో భూముల నమోదు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలపై ఆధారాలతో విచారణ జరగాలని కోరారు.మున్సిపాలిటీకి అందించిన యంత్రాలు, వాహనాలు ప్రజల ఆస్తులని, వాటిని ప్రైవేటు పనులకు వినియోగిస్తున్నట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా ప్రజాసంస్థల పనితీరుపై విమర్శలు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకొచ్చి నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. మాటలతో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నారాయణఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవంబర్ 11 (అమీన్‌పూర్): బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఈ నెల 22న నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం మహోత్సవానికి హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, మాజీ ఎంపీటీసీ అనిల్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రమణీయ ఎన్‌క్లేవ్ ఫేజ్-1 కాలనీవాసులకు ప్రత్యేక ఆహ్వానం

శివారెడ్డి కానుకగా అందించిన దీపాల స్టాండ్‌లో నిత్యం దీపారాధన



నవంబర్ 11 (పటాన్‌చెరు): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రమణీయ ఎన్‌క్లేవ్ ఫేజ్-1లో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక దీపారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో కాలనీవాసి శివారెడ్డి కానుకగా అందించిన దీపాల స్టాండ్‌లో ప్రతిరోజూ సాయంత్రం 5.30 గంటలకు దీపారాధన జరుగుతోంది.దీపాల స్టాండ్‌లో దీపాలు వెలిగించేందుకు అవసరమైన నూనె, వత్తులు ఆలయంలో అందుబాటులో ఉన్నాయని ఆలయ కమిటీ తెలిపింది. భక్తులు స్వచ్ఛందంగా నూనె, వత్తులు తీసుకువచ్చినా స్వీకరిస్తామని పేర్కొంది. కాలనీలోని మహిళలు, కుటుంబ సభ్యులు ప్రతిరోజూ సాయంత్రం ఆలయానికి విచ్చేసి దీపారాధనలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.
ఇట్లు: శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ



పెద్దపల్లి జిల్లాలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

రూ.18,650 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం..

నలుగురు అరెస్ట్, మరొకరు పరారీ

నవంబర్ 11 (సెంటినరీ కాలనీ): పెద్దపల్లి జిల్లా రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంటినరీ కాలనీలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. డబ్బులు పందెంగా పెట్టి మూడు ముక్కలాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీస్ కమిషనర్ ఆదేశాలతో నార్కోటిక్ టీమ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా ఈ దాడి నిర్వహించారు. ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ దీకొండ రమేష్, రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి దాడి చేశారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.18,650 నగదు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెంటినరీ కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగులు మట్టా ప్రశాంత్ (40), దొంతరవేణి సదానందం (37), బేగంపేట ఎక్స్‌రోడ్డుకు చెందిన ఎస్.కె. చాంద్ పాషా (30), పూర్ణ కార్తీక్ (30) అరెస్టయిన వారిలో ఉన్నారు.ఇదే కేసులో బేగంపేట ఎక్స్‌రోడ్డుకు చెందిన మైలారపు అనిల్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన నలుగురు నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్‌ఫోన్లను తదుపరి చట్టపరమైన చర్యల కోసం రామగిరి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. అక్రమంగా పేకాట ఆడినా, నిర్వహించినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి

మద్దతు ధరతోనే రైతులకు మేలు: చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి

దళారులను ఆశ్రయించవద్దని రైతులకు సూచన

ర్, నవంబర్ 11, యాదాద్రి భువనగిరి జిల్లా

ప్రతినిధి :



రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందేలా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ కోరారు. బుధవారం భువనగిరి పట్టణ పరిధిలోని బొమ్మాయిపల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వానాకాలం (ఖరీఫ్) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రేడ్-ఎ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,440 మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. రైతులు ఎవరూ దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. విక్రయించిన వారం రోజుల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా నగదు జమ అవుతుందని చెప్పారు. తేమ శాతం నిబంధనల మేరకు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, శుభ్రం చేసి కేంద్రాలకు తీసుకురావాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రం వద్ద అన్ని సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, స్థానిక కౌన్సిలర్ గంజి శ్రీవాణి, మాజీ కౌన్సిలర్ జిట్టా వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



భూ రీ-సర్వే ప్రక్రియపై రెవెన్యూ మంత్రి పొంగులేటి సమీక్ష

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

నవంబర్ 11,

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో భూ రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రెవెన్యూ, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న భూ రీ-సర్వే పురోగతిపై ఆయన సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ?ఈ సమీక్షా సమావేశంలో భాగంగా రీ-సర్వే నిర్వహణలో ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనాపరమైన అంశాలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై మంత్రి జిల్లాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, నిర్దిష్ట గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. ?ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకారెడ్డి పాల్గొన్నారు. జిల్లాలో రీ-సర్వే కోసం చేపట్టిన ముందస్తు చర్యలు, క్షేత్రస్థాయి బృందాల ఏర్పాటు, సర్వే పురోగతికి సంబంధించిన వివరాలను కలెక్టర్ మంత్రికి వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

నెలలు గడుస్తున్నా ధాన్యం కొనుగోళ్లు శూన్యం..
వెంకటాపూర్‌లో రైతుల సమస్యలు తెలుసుకున్న భూపాల్ రెడ్డి

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఫొటోలకే పరిమితమయ్యారు..
రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం: మాజీ ఎమ్మెల్యే




,

నవంబర్ 11 (నారాయణఖేడ్):
నారాయణఖేడ్ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లు చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. మంగళవారం నారాయణఖేడ్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఫొటోలకు పరిమితమయ్యారని, క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదని విమర్శించారు. ప్రభుత్వ కొనుగోళ్లు జరగకపోగా, ప్రైవేటు వ్యాపారులు ధాన్యం కొనుగోలు చేయడానికి ముందుకు వస్తే వారిని కూడా బెదిరిస్తూ అడ్డుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. దీంతో రైతులు తమ పంటను ఎవరికి విక్రయించాలో తెలియక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.విద్యుత్ సరఫరా, సాగునీటి సమస్యలతో ఇప్పటికే పంట దిగుబడులు తగ్గి నష్టపోయిన రైతులు, ప్రస్తుతం పండించిన ధాన్యాన్ని కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతే రాజు అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో ఎందుకు జాప్యం చేస్తోందని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రైతుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలను ప్రస్తావిస్తూ ప్రస్తుత ప్రభుత్వంలో రైతులు పంట విక్రయించుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి అన్ని కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని, రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన నగదుతో పాటు ప్రకటించిన బోనస్‌ను కూడా రైతుల ఖాతాల్లో జాప్యం లేకుండా జమ చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని భూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ యువజన అధ్యక్షుడు మచ్చేందర్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విట్టల్, మాజీ ఎంపీటీసీ బక్షిరామ్ నాయక్, మల్గొండ, కేశన్న, మారుతి, సీతిబాయి, దేవుళ్ల నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 15న సాకి చెరువు వేదికగా ఛట్ పూజ మహోత్సవం

ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు..
రితేష్ పాండే, కావ్యలతో సంగీత విభావరి

నవంబర్ 11 (పటాన్‌చెరు):
పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు వేదికగా ఈ నెల 15వ తేదీ ఆదివారం సాయంత్రం ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజ మహోత్సవాన్ని భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాయంలో ఛట్ పూజ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే జీఎంఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పటాన్‌చెరు వేదికగా ఛట్ పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాలతో పాటు తన సొంత నిధులతో భక్తులకు ఉచితంగా చెరుకును పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఉత్తర భారతీయుల సంక్షేమానికి నిరంతరం అండగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజలతో సమానంగా వివిధ రాష్ట్రాల ప్రజలను ఆదరిస్తూ వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఛట్ పూజ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నిర్వహించే సంగీత కార్యక్రమంలో ప్రముఖ గాయకులు రితేష్ పాండే, కావ్య పాల్గొని సంగీత విభావరి అందించనున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, రాజు, సుధాకర్ గౌడ్, సంజయ్ సింగ్, టింకు తదితరులు పాల్గొన్నారు.




సదర్ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి

యాదవుల ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీక సదర్ ఉత్సవాలు

రామచంద్రపురం, నవంబర్ 11

యాదవ సోదరుల ఐక్యత, ఆత్మగౌరవం, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సదర్ ఉత్సవాలు పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రపురంలో ఘనంగా నిర్వహించారు.శ్రీనివాస్ నగర్ కాలనీ మార్కెట్ యార్డులో యాదవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, తెలంగాణ యాదవ కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్ యాదవ్, అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, పరమేష్ యాదవ్, భాస్కర్ ముదిరాజ్, ఐలేష్ యాదవ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం వికాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లోనూ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దున్నపోతుల ప్రదర్శనను తిలకించి యాదవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సదర్ ఉత్సవాలు యాదవుల ఐక్యత, ఆత్మగౌరవం, తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు రమేష్ యాదవ్, నవీన్ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, పెద్ద సంఖ్యలో యాదవ సోదరులు పాల్గొన్నారు.





అల్వాల్ టిమ్స్ ఆసుపత్రి ప్రారంభంలో ప్రభుత్వ జాప్యం

కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఉద్దేశంతోనే ఆలస్యమా? ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి
కంటోన్మెంట్ బీఆర్ఎస్ నేతలు

అల్వాల్, నవంబర్ 11 :
పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన అల్వాల్ టిమ్స్ ఆసుపత్రిని తక్షణమే ప్రారంభించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జి మన్నె క్రిశాంక్, ఉద్యమకారుడు గజ్జెల నాగేష్, ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితతో కలిసి ఆసుపత్రిని సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా క్రిశాంక్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 1,000 పడకల ఆసుపత్రిని ఇప్పటివరకు ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 90 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పగా, తాజాగా మంత్రి దామోదర రాజనర్సింహ 95 శాతం పనులు పూర్తయ్యాయని ప్రకటించడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 23 నెలల్లో కేవలం ఐదు శాతం పనులే పూర్తయ్యాయా అని నిలదీశారు. గత ఏడాది ఆగస్టు 31 నాటికి పనులు పూర్తి చేస్తామని, దసరా, దీపావళి నాటికి ప్రారంభిస్తామని ప్రకటించినా వాయిదా వేస్తూ వస్తున్నారని విమర్శించారు.కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతోనే ఆసుపత్రి ప్రారంభాన్ని జాప్యం చేస్తున్నారా అని క్రిశాంక్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించకుండా ప్రైవేటు వైద్య సంస్థలకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. మెడికవర్ ఆసుపత్రి డైరెక్టర్లు, వాటాదారులతో ప్రభుత్వ పెద్దలకు ఉన్న సంబంధాలపై సమాధానం చెప్పాలని, స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్, కాంట్రాక్టర్ల వ్యవహారంపైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుడు గజ్జెల నాగేష్ మాట్లాడుతూ.. 2022 ఫిబ్రవరిలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అల్వాల్‌లో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, హైదరాబాద్ చుట్టూ మరో మూడు ఆసుపత్రులతో కలిపి సుమారు రూ.3 వేల కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టును ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులకు రంగులు మార్చి ప్రారంభోత్సవాలు చేస్తున్న ప్రభుత్వం, ప్రజలకు ఉపయోగపడే టిమ్స్ ఆసుపత్రిని ఎందుకు ప్రారంభించడం లేదని నాగేష్ ప్రశ్నించారు. దసరా, దీపావళికి ప్రారంభిస్తామని చెప్పిన ప్రభుత్వం, సంక్రాంతి సమీపిస్తున్నా స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ఆసుపత్రిని నిర్వహించే సామర్థ్యం లేకపోతే కేసీఆర్ సలహాలు తీసుకోవాలని ఎద్దేవా చేశారు. భూములపై చూపుతున్న శ్రద్ధ పేద ప్రజల వైద్య అవసరాలపై చూపడం లేదని విమర్శించారు. ఆసుపత్రి ప్రారంభానికి ప్రభుత్వం కచ్చితమైన తేదీ ప్రకటించి, అల్వాల్ టిమ్స్‌ను తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.





బహుజనుల ఐక్యతకు సంగారెడ్డిలో భారీ సభ..

డిసెంబర్ 8న అంబేద్కర్ భవన్‌లో సమరభేరి!
సభకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసిన టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి

నవంబర్ 11 (సంగారెడ్డి):
భారత రాజ్యాంగం – బహుజనుల ఐక్యత అనే అంశంపై డిసెంబర్ 8, 2026న సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించనున్న సభకు సంబంధించిన కరపత్రాన్ని టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి తన నివాసంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మేధావులు, రచయితలు, కవులు, అంబేద్కర్ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బహుజనుల ఐక్యత, రాజ్యాంగ విలువలపై జరిగే ఈ సభలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రారం దేవదాస్, బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ్రాట్ గోవర్ధన్, మల్కాపూర్ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, మల్కాపూర్ ఉపసర్పంచ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



బోల్లారం వాసన్న కుంట ఆక్రమణలపై స్థానికుల ఫిర్యాదు

ఆక్రమణలను తొలగించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరిక

నవంబర్ 11 (జిన్నారం):
సంగారెడ్డి జిల్లా బోల్లారం గ్రామంలోని చారిత్రాత్మక వాసన్న కుంట చెరువును నాలుగు ప్రైవేటు పరిశ్రమలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టాయని ఆరోపిస్తూ స్థానికులు బుధవారం జిల్లా నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్‌కు వినతిపత్రం సమర్పించారు. చెరువు ఆక్రమణలకు పాల్పడిన పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.చెరువుల పరిరక్షణను పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు కొన్నేళ్లుగా తమ విధుల్లో విఫలమయ్యారని గ్రామస్తులు ఆరోపించారు. స్థానిక పర్యావరణం, భూగర్భ జలాలు, సహజ వనరుల పరిరక్షణ కోసం తామంతా ఏకమై పోరాటాన్ని ఉధృతం చేస్తున్నామని తెలిపారు. వెంటనే చెరువును సర్వే చేసి ఆక్రమణలను తొలగించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సందర్భంగా పిటిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెరువులో చేపట్టిన అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

అనంతగిరిపల్లిలో 10 సీసీ కెమెరాల ఏర్పాటు

నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు దోహదం: సీఐ రవిరాజు

గౌరారం, నవంబర్ 11



సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో చేపట్టిన సిద్దిపేట సురక్షా నేత్ర కార్యక్రమంలో భాగంగా గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతగిరిపల్లి గ్రామంలో 10 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నాచారం సీడ్స్ కంపెనీ, అనంతగిరిపల్లి యాజమాన్యం సహకారంతో వీటిని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నవంబర్ 11న ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవిరాజు, గౌరారం ఎస్ఐ జె. ఆరోగ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రవిరాజు మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణతో పాటు నేరాల ఛేదనకు, ప్రజల భద్రతకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామ ప్రజలు సీసీ కెమెరాల నిర్వహణలో భాగస్వాములై పోలీసులకు సహకరించాలని సూచించారు.గ్రామ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన నాచారం సీడ్స్ కంపెనీ యాజమాన్యానికి పోలీసు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.



శర్వానంద్ 'భోగి' విడుదల వాయిదా
మేకర్స్ అధికారిక ప్రకటన

శర్వానంద్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా భోగి విడుదల వాయిదా పడింది. వాస్తవానికి ఈ చిత్రం రేపు (నవంబర్ 12న) వరల్డ్?వైడ్?గా రిలీజ్ కావాల్సి ఉంది. అయితే ఊహించని కారణాల వల్ల సినిమా గురువారం థియేటర్లలోకి రావడం లేదంటూ మేకర్స్ ఇవాళ సాయంత్రం అధికారిక ప్రకటన విడుదల చేశారు. కొత్త రిలీజ్ డేట్ కూడా ఇంకా ఫిక్స్ చేయలేదని అందులో పేర్కొన్నారు.'మా అందరికి భోగి ఎంతో ప్రత్యేకమైన ప్రాజెక్ట్. దీనిని గొప్ప ఆశయంతో, ఎంతో ఉత్సాహం, అంకితభావంతో రూపొందిస్తున్నాం. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా, వారికి అద్భుతమైన థియేట్రికల్ అనుభవాన్ని అందించాలన్న లక్ష్యంతోనే మొదటి నుంచి కష్టపడి పనిచేస్తున్నాం. అయితే కొన్ని ఊహించని కారణాల వల్ల భోగి చిత్రం విడుదల వాయిదా వేయాల్సి వచ్చింది. సినిమా విడుదలకు సంబంధించి వచ్చే ఎలాంటి ఊహాగానాలను నమ్మవద్దని లేదా ప్రచారం చేయవద్దని కోరుతున్నాం. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తాము' అని నిర్మాణ సంస్థ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ ఎక్స్?లో అధికారికంగా స్టేట్?మెంట్ రిలీజ్ చేసింది. ఏదేమైనా రిలీజ్?కు ఒక్క రోజు ముందు వాయిదా పడడం ఫ్యాన్స్?కు బిగ్ షాక్ అనే చెప్పాలి!

మొన్న ట్రైలర్ ఇప్పుడు సినిమా

అయితే నవంబర్ 12న రిలీజ్? కోసం మేకర్స్ అన్ని ఏర్పాట్లు చేసుకొని పక్కా ప్లానింగ్?తో ముందుకెళ్లారు. ఈ క్రమంలోనే ఈ నెల 07న హైదరాబాద్?లోని పార్క్ హయాత్?లో ట్రైలర్ అండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్? నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. కానీ ట్రైలర్?తోపాటు ప్రీ రిలీజ్ ఈవెంట్?ను కూడా వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ అదే రోజు ప్రకటించారు. 'ఊహించని సాంకేతిక సమస్యల కారణంగా, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భోగి ట్రైలర్ విడుదల, ప్రీ- రిలీజ్ ఈవెంట్‌ను వాయిదా వేశాము' అని పేర్కొంటూ ఓ స్టేట్?మెంట్ రిలీజ్ చేశారు. తాజాగా సినిమా కూడా వాయిదా పడింది.

కారణం అదేనా?

సినిమా వాయిదాకు గల కచ్చితమైన కారణాలను మేకర్స్ వెల్లడించలేదు. కానీ, సెన్సార్? పనుల్లో మూవీటీమ్ కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఇన్?సైడ్ టాక్ నడుస్తోంది. కానీ దీనిపై ఇంకా స్పష్టత లేదు. అయితే ఈ నిరీక్షణకు తగిన ప్రతిఫలం ఉంటుందని చిత్ర బృందం ప్రేక్షకులతో చెబుతోంది. మరి ఆడియెన్స్ అంచనాలను ఎంతవరకు అందుకుంటారో చూడాలి. కానీ ఇప్పటికైతే అభిమానులు కొత్త విడుదల తేదీ కోసం ఎదురుచూస్తున్నారు.ఈ సినిమాను దర్శకుడు సంపత్ నంది పాన్ఇండియా రేంజ్?లో తెరకెక్కించారు. గ్రామీణ నేపథ్యంలోని యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందింది. 1960ల్లో ఆదిలాబాద్- మహారాష్ట్ర సరిహద్దు గ్రామం బొగ్గుల గుట్టలో స్థానిక భూస్వాముల ఆధిపత్యంపై తిరుగుబాటు కథే ఈ చిత్ర నేపథ్యం. ఇక ఇప్పటికే బయటకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్, గ్లింప్స్, పాటలు సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ముఖ్యంగా 'ఎగిలివారంగ' పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ పాటకు యూట్యూబ్?లో ఇప్పటికే 66 లక్షలకుపైగా వ్యూస్ వచ్చాయి. ఇందులో అనుపమ పరమేశ్వరన్ ఫీమేల్? లీడ్?లో నటించగా, డింపుల్ హయాతి కీలక పాత్ర పోషించారు. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్?పై కె.కె. రాధామోహన్ ఈ చిత్రాన్ని నిర్మించారు.